క్లుప్తంగా

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

• జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ



సన్మానం అందుకున్న వలంటీర్లతో అధికారులు, నాయకులు

పొదలకూరు : గ్రామ, వార్డు వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ అన్నారు. స్థానిక వూకోటి రామయ్య(శ్రామికనగర్) నగర్‌లో పొదలకూరు బిట్-2 సచివాలయ పరిధిలోని 20 మంది వలంటీర్లను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన ఇంటింటికీ వెళ్లి తెల్లవారుజామున పింఛన్ ఇవ్వడం వలంటీర్ల సేవలకు నిదర్శనంగా పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ సోమా అరుణ మాట్లాడుతూ వలంటీర్ల సేవలను కొందరు తప్పుపడుతున్నారని, వారు ప్రభుత్వానికి, ప్రజ లకు వారధిలాంటి వారన్నారు. ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య, పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి వలంటీర్ల సేవలను కొనియాడారు. అనంతరం సచివాలయ పరిధిలోని వలంటీర్లను ఘనంగా సన్మానించి స్వీట్‌బాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, వూకోటి లక్ష్మీనారాయణ, సోమా భాస్కర్‌రావు, రామకృష్ణయ్య, ఎం.శివశంకర్, ఎం.శేఖర్‌బాబు, డి.విజయభాస్కర్‌రెడ్డి, జి.వేణుగోపాల్‌రెడ్డి, ఎం.రామిరెడ్డి, టి.ప్రసాద్, వార్డుసభ్యులు ఎ.అనూరాధ, హేమంత్, జయమూర్తిరెడ్డి, ఎస్.పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి, భరతనాట్య ప్రదర్శన



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయంలో ఆదివారం జరిగిన కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజయవాడకు చెందిన మువ్వాగోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులు కామాక్షితాయి సమేత మల్లికార్జున స్వామి నృత్య నీరాజన కార్యక్రమం నిర్వహించారు. ప్రదర్శనల అనంతరం ఆలయ నిర్వాహకులు విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఈఓ గిరికృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ



పొదలకూరు : జగనన్న కాలనీల్లో ఇంటి నివేశన స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను లబ్ధిదారులకు ఆదివారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని జగనన్న లేఅవుట్లలో లబ్ధిదారులకు అందజేసిన ప్లాట్లను సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ చేసి శాశ్వత హక్కులు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలతారెడ్డి, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అరుణ, పార్టీ నేతలు పెదమల్లు రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులురెడ్డి, జి.వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ నిర్మలమ్మ, ఎంపీటీసీలు జి.శ్రీనివాసులురెడ్డి, జి.లక్ష్మీకల్యాణి, బి.భారతమ్మ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనపరచిన విద్యార్థులు

వింజమూరు (ఉదయగిరి): నెల్లూరులోని వీకేఎస్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో కలర్ డిటెక్ట్ టెస్ట్‌లో వింజమూరు విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారు. ఎం.నిఖిల్, ఆర్య, పి.మైథిలి రెడ్-1 బెల్టు సాధించారు. మిగతా వారు ఎల్లో, గ్రీన్ బెల్టులు సాధించారు. నెల్లూరు జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.శ్రీనివాసులు, నేషనల్ తైక్వాండో రెఫరీ ఎం.లక్ష్మీనారాయణ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బెల్టులు అందజేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన నేషనల్ కోచ్ జి.జెరుబ్బాబే కూడా అభినందించారు. విద్యార్థులు ప్రతిభ కనపరచడంపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

మాదరాజుగూడూరుతో విడదీయలేని బంధం

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: రూరల్ మండలంలోని మాదరాజుగూడూరుతో తనకు విడదీయలేని బంధం ఉందని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మాదరాజుగూడూరు, కలివెలపాళెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనను ఆదివారం చేపట్టారు. అనంతరం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారానికి ఎంపీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశానని చెప్పారు. నాటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో అనేక మంది పెద్దలతో తనకు సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రూరల్ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామాభివృద్ధి కోసం నిధులను భారీగా కేటాయించానని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ పొందాలంటే పంచాయతీ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేదని, అయితే ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ ద్వారా ఉదయం ఆరు గంటలకే వలంటీర్లు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలకు ఓటేస్తే ఇప్పుడొస్తున్న సంక్షేమ పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. రూ.వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనేదే తన సంకల్పమని, రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కలివెలపాళెంలో పలు అభివృద్ధి పనులను ఎంపీ ప్రారంభించారు. మాదరాజుగూడూరు, కలివెలపాళెం సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రూరల్ ఎంపీపీ బూడిద విజయ్‌కుమార్, నేతలు వీరరాఘవరెడ్డి, అజయ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్‌రెడ్డి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం





పోలియో చుక్కలను వేస్తున్న మస్తాన్‌బాషా, ఖలీల్ అహ్మద్

నెల్లూరు(అర్బన్): జిల్లాలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. రెండు చుక్కల మందుతో పోలియో వ్యాధిని దూరం చేయొచ్చని ప్రభుత్వాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ మస్తాన్‌బాషా పేర్కొన్నారు. నగరంలోని జీజీహెచ్‌లో పీపీ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లో చిన్నారులకు పోలియో చుక్కలను ఆయన వేశారు. పీపీ యూనిట్ వైద్యాధికారి వెంకటేశ్వర్లు, చిన్నపిల్లల విభాగ హెచ్‌ఓడీ డాక్టర్ సుల్తాన్, ఎస్సెన్సీయూ డాక్టర్ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉస్మాన్‌సాహెబ్‌పేటలో..

• పోలియోను పారదోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గైనకాలజిస్ట్ వినీలారెడ్డి పేర్కొన్నారు. ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని షిరిడీ సాయి ఫస్ట్ ఎయిడ్ కేంద్రంలో పోలియో బూత్‌ను కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, నేతలు శేషయ్య, మస్తానయ్య, రామదాసు, ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



32వ డివిజన్లో..

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని పీఎస్ఎం హైస్కూల్లో ఏర్పాటు చేసిన బూత్‌లో చిన్నారులకు పోలియో చుక్కలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ సమన్వయకర్త ఖలీల్ అహ్మద్ వేశారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను తప్పక వేయించాలని కోరారు.

నెల్లూరు(బారకాసు): నగరంలోని 32వ డివిజన్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. సంజయ్‌గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ వేశారు.

ఆదాలకే మా మద్దతు



పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే తమకెంతో ఇష్టమని, రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న పార్టీ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డికే తమ మద్దతు అని పలువురు పేర్కొన్నారు. వేమిరెడ్డి దంపతులు టీడీపీలో చేరికను పురస్కరించుకొని చంద్రబాబు ఇటీవల నెల్లూరొచ్చారు. ఈ క్రమంలో వీరితో పాటు టీడీపీలో చేరిన 23వ డివిజన్ కల్యాణ్‌నగర్‌కు చెందిన గుండెబోయిన రవి దంపతులు, కూరాకు నరసింహులు దంపతులు తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి ఆదివారం చేరుకున్నారు. ఈ తరుణంలో నగరంలోని తన కార్యాలయంలో వీరికి పార్టీ కండువాలు కప్పి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వీరిని మన స్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, భవిష్యత్తులో ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ - 2 అధ్యక్షుడు పాతపాటి పుల్లారెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నేతలు మల్లికార్జున్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, రాజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

6న రాజరాజేశ్వరి అమ్మవారికి పుష్పయాగం

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి పుష్పయాగాన్ని ఈ నెల ఆరున నిర్వహించనున్నామని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త రత్నం జయరామ్, ఈఓ వెంకటసుబ్బయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తరలిరావాలని కోరారు.

కార్పొరేషన్లో 'స్పందన' నేడు

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నామని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు అర్జీలను అందజేయాలని కోరారు.

డాక్టర్ మురళీకృష్ణకు పురస్కారం



పొదలకూరు (ముత్తుకూరు) : జ్యోతిష్య శాస్త్రంలో విశేష కృషి, పరిశోధన చేసినందుకు ముత్తుకూరుకు చెందిన డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు ఆదివారం 'జ్యోతిష్య బ్రహ్మ' పురస్కారం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన రుద్రాక్ష వైభవం, ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఈ పురస్కారం ప్రదానం చేశారు. సినీ నటుడు కాదంబరి కిరణ్, హాస్యనటుడు జెన్నీల చేతుల మీదుగా మురళీకృష్ణకు పురస్కారం అందజేశారు.

పాతబావి పూడ్చివేత



పొదలకూరు : మండలంలోని బిరదవోలు గ్రామ పొలాల్లో శివాలయానికి సమీపంలో పాతబావి పూడ్చివేత పనులు చేపట్టారు. ఇటీవల మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సచివాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు పాతబావి గురించి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. దీంతో బావి పూడ్చివేత పనులు వేగంగా జరుగుతున్నాయి. వెంటనే స్పందించిన మంత్రికి గ్రామస్తులు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు.

యోగా గురువుకు సత్కారం



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): యోగా సాధన ద్వారా మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం లభిస్తుందని వాకర్స్ లాఫింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉద్యోగ సంఘాల మాజీ వైస్ చైర్మన్ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. యోగాతో పాటు లాఫింగ్ టిప్స్‌ను నేర్పించిన యోగా గురువు వెంకురెడ్డిని వాకర్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో వీఆర్సీ గ్రౌండ్స్‌లో ఆదివారం సత్కరించారు. లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు బండారు సుబ్బారెడ్డి, చర్మవ్యాధుల నిపుణుడు భాస్కర్‌రావు, న్యాయవాది నన్నేసాహెబ్, వాకర్స్ గవర్నర్ వెంకటాద్రిరెడ్డి, జైల్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, లక్ష్మణ్‌కుమార్‌రెడ్డి, సుభాషిణి, ప్రసాద్, ఇరిగేషన్ టెక్నికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో ఎంతో ఉపయోగం



మాట్లాడుతున్న హరిప్రసాద్‌రెడ్డి

నెల్లూరు(అర్బన్): పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్యశిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని నారాయణ స్పెషాల్టీ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్టోన్‌హౌస్‌పేటలోని జేవీ రాజు హోమ్స్.. రెడ్ల ఐక్యవేదిక సభ్యులకు భక్తవత్సలనగర్‌లోని ఏఎన్నార్ ఫంక్షన్ హాల్లో ఉచిత వైద్యశిబిరాలను నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. సుమారు 600 మందికి వైద్యసేవలను అందించామని వివరించారు. రెడ్ల ఐక్యవేదిక సభ్యులు నరసింహారెడ్డి, నారాయణ ఆస్పత్రి ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గ సమావేశం



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నెల్లూరు (టౌన్): అన్నమయ్య సర్కిల్లోని యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు శేషు, ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ, అసోసియేట్ అధ్యక్షుడు అచ్చయ్య, కోశాధికారి మురళీధర్‌రావు, కార్యదర్శులు నాగిరెడ్డి, గంగాధర్, తిరుపతయ్య, ఖాజావలీ తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన సెలక్షన్ కమిటీ సభ్యుడిగా శ్రీనివాస్



నెల్లూరు(మినీబైపాస్): పీఎం విశ్వకర్మ యోజన సెలక్షన్ కమిటీ సభ్యుడిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్‌ను నియమించారని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, పీఎం విశ్వకర్మ యోజన రాష్ట్ర ఇన్‌చార్జి గోపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెస్సెమ్ఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పీఎం విశ్వకర్మ యోజనకు సంబంధించి జిల్లా సెలక్షన్ కమిటీలో 17 మంది ఉంటారని తెలిపారు. ఇందులో చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా పరిశ్రమల కేంద్ర జిల్లా మేనేజర్ తదితర 12 మంది అధికారులు సభ్యులుగా ఉంటారని వివరించారు. వీరితో పాటు సభ్యులుగా తమ పార్టీకి చెందిన వారు ముగ్గురు ఉంటారని వివరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నెల్లూరు (టౌన్): సరస్వతీనగర్‌లోని రత్నం స్కూల్లో కల్చరల్ కాడెన్స్ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు కృష్ణకిషోర్, వాసంతికిషోర్, జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు, ప్రిన్సిపల్స్ జాస్మిన్, నాగేంద్ర, మేనేజర్ అజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరుడికి విశేష పూజలు



నెల్లూరు(బృందావనం): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో విశేష పూజలను ఆదివారం నిర్వహించారు. మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, పల్లకిసేవను ప్రధానార్చకుడు రామావఝుల శ్రీనివాసులుశర్మ ఆధ్వర్యంలో జరిపారు. బాలాత్రిపురసుందరి నృత్యనికేతన్ నాట్యాచార్యులు వేదాంతం విధుమౌళి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం అలరించింది. ఉభయకర్తలుగా చెరుకుపల్లి తిరుపాల్‌రెడ్డి, రమణమ్మ దంపతులు వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తలు బాలాజీసింగ్, ధర్మసింగ్, ఈఓ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఏపీజీఈఏ కార్యవర్గ ఎన్నిక



నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని ఐఎంఏ హాల్లో ఏపీజీఈఏ జిల్లా ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాగసాయి, పరిశీలకుడిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి వ్యవహరించారు. నామినేషన్‌ను ఒకే ప్యానల్ దాఖలు చేసింది. దీంతో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా రామ్‌ప్రసాద్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఏపీజీఈఏ రాష్ట్ర సలహా సంఘ చైర్మన్ చొప్పా రవీంద్రబాబు అభినందించారు.

రోడ్డు పనుల పరిశీలన



నెల్లూరు(బారకాసు): నగరంలోని 38వ డివిజన్లో గల రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ ప్రాంతంలో బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి దాసరి రాజేష్, రెడ్‌క్రాస్ సభ్యుడు మలిరెడ్డి కోటారెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెడ్ల ఐక్యవేదిక రాష్ట్ర సమావేశం



నెల్లూరు(బృందావనం): రెడ్డి సంఘీయులు సమైక్యంగా సాగాలని నేతలు పిలుపునిచ్చారు. భక్తవత్సలనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో రెడ్ల ఐక్యవేదిక రాష్ట్రస్థాయి ప్రథమ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సంఘ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన పేద రెడ్డి పిల్లలకు రూ.ఐదు వేల చొప్పున అందజేశారు. రెడ్డి ప్రముఖుల వేషధారణ, భరతనాట్య, జానపద నృత్యాలు తదితర కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు.

రెడ్ల చరిత్రతో కూడిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. పలువుర్ని సత్కరించారు. ఐక్యవేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిర్మల నరసింహారెడ్డి, డాక్టర్ బీవీ రెడ్డి, గౌరవాధ్యక్షుడు హైటెక్ రమణారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు వెందోటి ధనుంజయరెడ్డి, సభ్యులు కాటంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, గుండాల ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు వైద్య పరీక్షలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): దాదాపు 400 మంది వాకర్స్‌కు బీపీ, షుగర్ పరీక్షలను ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైడ్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి అనంతరామారావు మాట్లాడారు. వాకర్స్‌కు బీపీ, షుగర్ పరీక్షలను ప్రతి నెలా మొదటి ఆదివారం నిర్వహిస్తున్నామని చెప్పారు. అసోసియేషన్ కార్యదర్శి గుర్రం వెంకటసురేంద్ర, కోశాధికారి అరిగెల సాయిరామ్, మెడికల్ కో ఆర్డినేటర్ సత్యనాథ్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వెంకటేశ్వరరావు మాజీ అధ్యక్షుడు బాసం శేషగిరిరావు, రంగారావు, గౌరవాధ్యక్షుడు కిలారి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.